## గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

కార్పొరేటర్ దొడ్ల



సమావేశంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజల మనిషి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమావేశమై రానున్న ఎన్నికల కార్యచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌ను, అలాగే వెంకటపాపయ్య నగర్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాశినాథ్‌యాదవ్, శివరాజ్‌గౌడ్, కిషన్, అంజయ్యయాదవ్, రాందాస్‌గౌడ్, నాగేశ్వరరావు, నరసింహా, జనార్ధన్‌రావు, వెంకటస్వామిగౌడ్, జీవన్‌రెడ్డి, యాదగిరి, రమేష్, సాయిగౌడ్, సద్మయ్య పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశాలు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: నేడు ఉదయం 8గంటలకు బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశాలలో భాగంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్, మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, స్థానిక డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి బిఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, అయా డివిజన్ అసోసియేషన్ సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కొంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో 125 గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్, ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మాట్లాడుతూ గాజులరామారం డివిజన్‌లో కోట్ల రూపాయల నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇది ప్రజలకు స్పష్టంగా వివరిస్తే బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



మోతీనగర్ డాన్‌బోస్కో డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తున్న ఉస్మానియా విశ్వ విద్యాలయం మానసిక నిపుణులు ప్రొఫెసర్ అంజలా డేవిడ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మోతీనగర్‌లోని డాన్‌బోస్కో డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. 2020,23 అకాడమిక్ ఇయర్‌లో డిగ్రీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉస్మానియా విశ్వ విద్యాలయం మానసిక నిపుణులు ప్రొఫెసర్ అంజలా డేవిడ్, రేవరెండ్ ఫాదర్ గోపి పీటర్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ థామస్ అక్వినాస్, కామర్స్ హెచ్‌ఓడి బాలరాజు, కంప్యూటర్ హెచ్‌ఓడి రవి, అఐడ్ సైన్స్ హెచ్‌ఓడి కృష్ణజోషి, కో ఆర్డినేటర్స్ ఫాతిమా, సతీష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కష్టపడ్డా..

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కష్టపడ్డానని అలాంటిది తనకు టికెట్ ఇవ్వకుండ అజారుద్దీన్‌కు కేటాయించడాన్ని పిజెఆర్ తనయుడు కాంగ్రెస్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి తప్పు పట్టారు. రెండో జాబితాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి టికెట్ తనకు రాకపోవడంతో మనస్థాపం చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి తన అనుచరులతో చర్చించాక భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఖైరతాబాద్ నియోజకవర్గంలో గతంలో పిజిఆర్ అనీ జూబ్లీహిల్స్ ఏర్పడ్డాక నగరంలో కాంగ్రెస్ పార్టీకి పిజెఆర్ పేరే గుర్తుకు వస్తుందని అలాంటిది ఆయన తనయుడిగా తనకు టికెట్ ఇవ్వకుండా చాలా అవమాన పరిచారని అయిన తాను పోటీలో ఉంటున్నానని పేర్కొన్నారు. ఇందుకు గాను ఆదివారం ఉదయం 9:30గంటలకు రాజీవ్‌నగర్‌లో భావన ఎన్‌కేవ్‌లో పిజెఆర్, పివిఆర్ అభిమానులు అందరితో సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తారని తెలిపారు.

## ఆర్య వైశ్య సేవలు మరువలేనివి : మంత్రి తలసాని



ఆర్యవైశ్య ప్రముఖుల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: సేవకు మారుపేరు ఆర్యవైశ్యులని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య ప్రముఖులు, వాసవీ క్లబ్ సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు రాజకీయంగా అధిక ప్రధాన్యత కల్పించిందన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్స్ చైర్మన్ల పదవులకు వైశ్యులకు పదవులు కల్పించిందన్నారు. గత 10 సంవత్సరాల్లో ఎంతో మందికి ఉపకారం చేశామన్నారు. వచ్చే నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో తనకు మద్ధతుగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సోమానంద్, ఐత రాములు, జగదీశ్, వెంకట నారాయణ, నాగమణి, యాదగిరి, భాస్కర్,ప్రకాశ్ పాల్గొన్నారు.

## పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: రాబోయే కొత్త ప్రభుత్వంలోనైనా తెలంగాణ రాష్ట్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కార మవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొక్కుల దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు,పెన్షనర్లకు సాలరీ గ్రాంట్ కింద ప్రభుత్వమే జీతాలు పెన్షన్స్ చెల్లిస్తున్నారని, వాటిని 0101 పద్దు కింద ట్రెజరీ నుంచి చెల్లించాలని, ఎటువంటి ఆర్థికభారం ఉండదనే విషయాన్ని గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలకు వినతిపత్రాల ద్వారా తెలపడం జరిగిందని, అయినా స్పందనలేదని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి నవనీతరావు, లైబ్రరీ పెన్షనర్ల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు నాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తన భద్రత విషయంలో వ్యవహరిస్తున్న తీరు అన్యాయంగా ఉందని జడ్జికి లేఖరాసినప్పటికీ న్యాయవ్యవస్థ స్పందించకపోవటం విచారకరమని అన్నారు. మాదకద్రవ్యాల కేసులో 70, 80 మందికి పైగా ఇదే జైలులో ఉండటం, వైఎస్సార్ సీపీ హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖలను విన్నతరువాత ఒక పథకం ప్రకారం చంద్రబాబునాయుడిపై ప్రభుత్వం ఆడిస్తున్న కుట్రలో భాగమని స్పష్టమవుతోందని అన్నారు. ఒకనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశంలోనే ప్రముఖ నాయకులలో ఒకరిగా పేరొందిన చంద్రబాబు నాయుడు తన భద్రత విషయంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నా పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం దారుణమని అన్నారు. రాజకీయ కుట్రలకు చంద్రబాబునాయుడు వంటి వ్యక్తిని బలి చేయాలని చూస్తే తెలుగు ప్రజలు సహించబోరని హెచ్చరించారు. చంద్రబాబునాయుడికి ఏది జరిగినా ప్రజలంతా తిరగబడతారని, ప్రభుత్వమే బాద్యత వహించాలని స్పష్టం చేశారు. తక్షనమే ప్రభుత్వం, న్యాయస్థానాలు స్పందించి, చంద్రబాబునాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, జి.యాదగిరిరావు, సత్యనారాయణ, జి.శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌యాదవ్‌కు అంబర్‌పేట్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

అఖిలభారత యాదవ్ మహాసభ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌యాదవ్, యశ్వంత్‌రాజ్

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: ఏళ్లతరబడి అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అఖిలభారత యాదవ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌కు టికెట్ కేటాయించకపోవడం అన్యాయమని దీనిపై కాంగ్రెస్ అదిష్టానం పునరాలోచన చేసి టికెట్ కేటాయించాలని యువజనవిభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికుడైన లక్ష్మణ్‌యాదవ్‌ను కాదని నియోజవకర్గానికి సంబంధం లేనివ్యక్తిని తతీసుకురావడం సమంజసం కాదన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీకి యాదవులు అండగా ఉంటే తెలంగాణలో రెడ్డి నాయత్వం అణచివేసే కుట్ర చేస్తుందన్నారు. మన్మోహన్‌ప్రధాని గా ఉన్న సమయంలో ములాయంసింగ్‌యాదవ్, శరద్‌యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్ వంటి యాదవ నాయకులు కాంగ్రేస్‌పార్టీని తమ భుజస్కందాలపై వేసుకున్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఈసమావేశంలో జాతీయ యువజన కోఆర్డినేటర్ గొర్ల యశ్వంత్‌రాజ్ యాదవ్, యువజనసంఘం గ్రేటర్ అధ్యక్షులు ఎం.విజయ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట డివిజన్‌లో రథంపై ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : షేక్‌పేట్ డివిజన్ శివాజీనగర్, వినోభానగర్, దత్తాత్రేయ నగర్, ఐకమత్య నగర్‌లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని గల్లీలన్నీ గులాబీమయంతో నిండిపోయాయి. ఈ ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మాగంటి గోపినాథ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, శివాజీ నగర్ అధ్యక్షుడు బాలకృష్ణ, సుభాష్ మల్లేష్, శ్రీనివాస్, వినోభానగర్ రమేష్, దత్తాత్రేయ నగర్ మధు, శ్రీనాథ్, రాజశ్రీ, ఐక్యమత్యనగర్ కుమార్, మహేష్, కృష్ణ, డివిజన్ నాయకులు వీరేష్, ఎల్లేష్ మహిళా అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షురాలు సరస్వతి, సునీత, రమేష్, పరమేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సాంస్కృతిక దిగ్గజాలకు సేవా పురస్కారాల ప్రదానోత్సవం

నాంపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త : చిమ్మపూడి శ్రీరామమూర్తి బహుముఖీన ప్రజ్ఞాశాలిగా సాహిత్యం, సంగీతంలో ఉన్నటువంటి వారిదైన ప్రత్యేక ప్రతిభను కనబరచడంతోపాటు ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి నాలుగు సంవత్సరాలు చేస్తున్న వివిధసేవలు, వైవిధ్యభరిత కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు కొనియాడుతూ పురస్కారగ్రహీతలకు శుభాభినందనలు తెలిపారు. చిమ్మపూడి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ చతుర్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దూరదర్శన్ మాజీ డైరెక్టర్ డా. పాలకుర్తి మధుసూదనరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆత్మీయ అతిథులు సుధామ, జి.సత్యవాణి, భాష్యం యదుమోహన్, చిమ్మపూడి శ్రీరామమూర్తి తదితరులతో కలిసి చిమ్మపూడి ఫౌండేషన్ సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవాసంస్థ చతుర్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా సంస్థ వార్షిక సంచికను ఆవిష్కరించారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 28ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేముఠాగోపాల్ దంపతులతో పాటు, ఆయన తనయుడు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా దంపతులు కూడా స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం స్వామివారి పాదాల వద్ద బీఫామ్ పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి శేషవస్త్రాలతో పాటు తీర్థప్రసాదాలను అందించారు.

## రీజెన్సీలో మెగా రక్తదాన శిబిరం



హైదరాబాద్ అక్టోబర్ 28,ప్రభాతవార్త: అంతర్జాతీయ పాకశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని రీజెన్సీ హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజీలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. దీంతో విద్యార్థులు పెద్దఎత్తున్న పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కుమార్, మాస్టర్ చెఫ్ ఆథర్, కార్పొరేట్ ఛెఫ్ రమేష్‌యాదవ్, చెఫ్ సతీష్‌కుమార్ తదిరులు పాల్గొన్నారు. ఈఏడాది గ్రోయింగ్ గ్రేట్ అనే థీమ్‌తో ..వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ చెఫ్స్ సొసైటీస్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ కాలినరీ అసోసియేషన్స్, సిఐహోటల్స్ ఆఫ్ హైదరాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల నుంచి సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అందజేశామని ఈరక్తదాన శిబిరంతోఆటు అనాథ పిల్లలకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం ఎలా తయారు చేయాలనే అంశాలపై అవగాహాన కల్పించడంతోపాటు వారికి సేవ కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించాలన్నదే అంతర్జాతీయ పాక శాస్త్ర దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

## కంటోన్మెంట్‌లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి : సుస్మిత



7వ వార్డులో పాదయాత్ర చేస్తున్న బిజెపి నాయకురాలు సుస్మిత తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్‌రావ్ తెలిపారు. శనివారం 7వ వార్డులోని సెంట్రల్ బ్యాటీ, 173,174 పోలింగ్‌బూత్ ప్రాంతాల్లో ఆమె పర్యటించి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్ ప్రభు, సుధీర్, మంజులాలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపిసి) వ్యవస్థాపక అధ్యక్షులు డా.గూడురి చెన్నారెడ్డి జాతీయ సమైక్యతను పటిష్ట పరుచుటకు భారతదేశ సర్వతోముఖాభివృద్ధికై ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ స్థాపించడం జరిగిందని మహిళా సాధికారత వికలాంగుల వృద్ధుల వితంతువుల మైనార్టీలకు సముచిత స్థాపన కల్పనకు కృషి, విద్య, వైద్యం, కార్మికుల కర్షకుల, సమస్యలు, కర్మాగారాలు, విద్యార్థి, ఉపాధ్యాయుల, సమస్యలతో పాటు ఉపాధి కల్పనకు పాటు పడుతూ అందరికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్ధికి మద్దతు తెలపాలని కోరారు.

## నవంబర్ 7నుంచి 9వరకు హైలైఫ్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: నవంబర్ 7నుంచి 9వరకు మాదాపూర్ హైటెక్‌సిటిలోని నోవాటెల్‌హోటల్‌లో హైలైఫ్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సినీ కథానాయిక లహరీతోసహా పలువురు మోడల్స్ సందడి చేసి వస్త్రప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు డిజైనర్లు డిజైన్ చేసిన సరికొత్త వస్త్రలను పరిచయం చేస్తూ ..ప్రదర్శించిన ఫ్యాషన్‌షో అద్యంతం అలరించింది. మూడు రోజులపాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా పేరొందిన దాదాపు 400 మందికిపైగా డిజైనర్లు తమ ఉత్పత్తులను నగరవాసులకు పరిచయం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా జి.కన్నయ్యలాల్

చార్మినార్,అక్టోబరు 28 ప్రభాతవార్త : పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కన్నయ్యలాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ది సాధ్యమవుతుందని తెలిపారు.కాగా చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా జావిద్ అక్రమ్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్ యాదవ్,బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా దేవేందర్ రెడ్డిలు నియమితులయ్యారు.

## అంబర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



పాల్గొన్న అంబర్‌పేట కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, సిదార్థ ముదిరాజ్ తదితరులు

హైదరాబాద్ అక్టోబరు 28 ప్రభాత వార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిదార్థ మూదిరాజ్ అధ్యక్షతన బూత్‌స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయకుమార్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి హాజరై కార్యకర్తల అభిప్రాయాలు, వారి సూచనలను తెలుసుకుని నాయకులకు, కార్యకర్తలు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని, డివిజన్‌లో బిఆర్ఎస్‌అభ్యర్థి కాలేరు వెంకటేశ్ చేసి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో చేసిన పనులను కూడా ప్రజలకు వివరించాలని కోరారు. అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నేతలు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగం చేయడం సహించం

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త : అధికార పార్టీ నాయకులు అధికారాన్ని,అధికారులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ హెచ్చరించారు. శనివారం ఆవుల మంద లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు ,కొందరు పోలీసులు తమ పార్టీ కార్యాలయానికి వచ్చి పోలింగ్ బూత్ కు దగ్గరలో ఉందని వెంటనే కార్యాలయాన్ని మూసివేయాలని బెదిరిస్తున్నారని మల్లిఖార్జున్ ఆరోపించారు.నిబంధనల ప్రకారం ఎన్నికల బూత్‌కు కార్యాలయం ఎంత దూరంలో ఉందో కొలతల వేయించి నోటీసులు ఇచ్చిన తరువాత మూసివేయాలని ఆదేశించాల్సి ఉంటుందన్నారు.అలా కాకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు,పోలీసులు బలవంతంగా పార్టీ కార్యాలయాన్ని మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని,ఇది సరైంది కాదని ఆయన అన్నారు.మహిళా నాయకురాలు ఉషా మాట్లాడుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాను పాల్గొన్నాను అనే కారణంతో పోలీసులు తన ఇంటిపై దాడిచేసి సోదాలు చేసారని,ఇది సరైన పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు.

## మల్లికార్జున నగర్‌లో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కాలేరు

హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, ఇతర ముఖ్యనాయకులతో బాగ్ అంబర్‌పేట డివిజన్, మల్లికార్జున నగర్‌లోని శివాలయంలో స్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో మల్లికార్జున నగర్ చెందిన బిజెపి ప్రముఖులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కాలేరు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వెంకటస్వామి, తిరుపతి, లక్ష్మి, బి.రాజేశ్వరిచారి, కె.నారాయణ, యు.శ్యాంసుందర్, శాంతమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. వచ్చే ఐదేళ్ళ కాలంలో చేపట్టబోయే కొత్త పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మల్లికార్జున నగర్‌ను ఎంతో అభివృద్ధి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యం

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: దళితుల ఐక్యతకు గొడ్డలిపెట్టులా తయారైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రదానంగా ఓడించడమే తమ పార్టీ తక్షణ కర్తవ్యమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఓడించడానికి సన్నద్ధమవుతున్నామని, ఆ నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పటేల్, రెడ్డి సామాజిక వర్గం రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తహతహలాడుతున్నదని ధ్వజమెత్తారు. వారు గెలిస్తే దళిత జాతి తీవ్రంగా అన్యాయానికి గురవుతుందని, దళితులకు భవిష్యత్తు ఉండదన్నారు. రెడ్ల ఆధిపత్యాన్ని ఈ ఎన్నికల్లో అడ్డుకుంటామని, దళిత బహుజన స్వతంత్ర ప్రజాస్వామిక శక్తులే రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవబోతున్నారని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఫండ్ కోసం కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న రేవంత్‌రెడ్డి, సిఎం కెసిఆర్‌తో ఒప్పదం చేసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులు, బిజెపిలోని రెడ్డి సామాజిక వర్గం అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తున్నారని ఆరోపించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత



గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కెటిఆర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. ఇప్పటికే టికెట్ స్థానికేతరులకు కేటాయించారని లోలోపల కుమ్ములాటలు జరుగుతుంటే తాజాగా మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ని కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రథసారధి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎతంగానో అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పాడాడటానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నారని, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారని, అదేవిధంగా కూకట్‌పల్లి నియోజకర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గతంలో ఏ నాయుడు చేయని అభివృద్ధిని చేసి చూనెట్టారని, వారిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మా బాధ్యత అని చున్ను పాషా అన్నారు. కెటిఆర్‌ను కలిసిన వారిలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జగదీష్, రషీద్, నర్సింహా, శశాంక్, అన్సూ, అసిప్, షేరు, ఖాజా పాషా, ఫయాజ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధ వైఖరిని ఖండించాలి



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు సభ్యులు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలని ప్రగతినగర్ సిఐటియు ఆటో స్టాండ్ దగ్గర శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య 1942 నుండి అంతకుముందు నుండి మూడు వర్గాల ప్రజల మధ్య సరిహద్దులు వారి ప్రార్థన మందిరాలు, మసీదులు భూభాగంలో ఉన్నటువంటి ఇతర సమస్యలపైన ఒకరు పైన ఒకరు దాడులు చేసుకుంటూ ఆరోజుల్లో వేలమంది అక్కడ ఉన్నటువంటి ప్రజలు చనిపోవడం జరిగిందన్నారు. ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు మేధావులు ఇలాంటి దాడులను అరికట్టాలని అన్ని ప్రాంతాలలో నిరసనలు సందేశాలు అనేక రూపంలో చేసి శాంతియుతంగా ఇరుదేశాలు ఉండాలని ఆలోచన వారికి చేరే విధంగా కార్యక్రమాలు మీరందరూ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పాలసీనపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.బాలపీరు, మహేష్‌రెడ్డి, ప్రభుదాసు, శ్రీను, నరసింహా సింగోటం జలీలు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతు పలుకుతున్న యువజన సంఘాలు



టీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సుహాసిని రెడ్డి

## టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**కౌడిపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త** అధికార పార్టీకి చెందిన పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్‌తో పాటు ఉపసర్పంచ్, ఇతర టీఆర్ఎస్ నాయకుల శనివారం చిలుముల సుహాసినిరెడ్డి ఆధ్వర్యంలో కౌడిపల్లిలోని తన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌడిపల్లి టిఆర్ఎస్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కౌడిపల్లి గోపాల్, బుజరంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ తొగరి సాయిలు, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆకుల మధు, లక్ష్మయ్య, కుమ్మరి విట్టల్, బక్క అనిల్ చింతల శ్రీకాంత్, వడ్లనాని ముక్క ప్రభాకర్, గణేష్‌తో పాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చిలుముల సుహాసినిరెడ్డి భర్త స్వర్గీయ కిషన్‌రెడ్డి సిపిఐ నుంచి ఎంతో కష్టపడి టిఆర్ఎస్‌లోకి వచ్చిన తమను పార్టీ అగౌర పరచడంతో అధికార పార్టీకి తన కొడుకు చిలిపి చెడ్ జడ్పీటీసీగా మూడున్నర సంవత్సరాలు చేసినప్పటికీ అగౌరపరచడంలో శేషసాయిరెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరమన్నారు. ఈ సారి ఎన్నికల్లో మా సత్తా ఏంటో అధికార పార్టీకి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం కృష్ణగౌడ్, వెంకట్రావుపేట్ ఎంపిటిసి పాషా, కాంగ్రెస్‌నాయకులు రమేష్, అయా గ్రామాల కాంగ్రెస్ నాయకుల ఉన్నారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ మండల అధ్యక్షులు



కాంగ్రెస్‌లో చేరుతున్న మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు సుబ్బారావు దేశ్‌పాండే

**అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుభాష్‌రావు దేశ్‌పాండే తన అనుచరులతో (బిఆర్ఎస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు) కలిసి శనివారం కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన సుభాష్‌రావు దేశ్‌పాండేను మాజీ ఉప ముఖ్యమంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా సుభాష్‌రావు దేశ్‌పాండే మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహాను భారీ మెజార్టీతో శాసన సభ మెట్లు ఎక్కేలా చేస్తామన్నారు.

## నారాయణఖేడ్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

### బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి



ఎన్నికల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో, నారాయఖేడ్ నియోజకవర్గంలో మూడవ మారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని నారాయణఖేడ్ బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోబతాండ, విఠల్‌నాయక్ తండా, మేఘ తండా, శ్యామ తండా, శాంతినగర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నిక ప్రచారంలో భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గిరిజన తండాలను నూతన పంచాయితీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షులు మేత్రి పండరి, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, నాయకులు అంజిరెడ్డి, సద్దాం రఫీక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం

### ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

**రాయపోల్, అక్టోబర్28 ప్రభాతవార్త**

రాష్ట్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేదని అలాంటప్పుడు దుబ్బాకలో బిజెపి పార్టీకి ఓటేస్తే చెత్తబుట్టలో వేసినట్టేనని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని మంతూర్, ఆనాజిపూర్, చిన్నమాసాన్‌పల్లి, చిన్న అరెపల్లి, లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆయా గ్రామాల మహిళలు బతుకమ్మ, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశిర్వదించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే400 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు బీమా రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం, పించన్ల పెంపు, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా రెండు లక్షలు, రైతుబంధు పెంపు వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వాల హాయంలో ఉమ్మడి దౌల్తాబాద్ మండల కరువు ప్రాంతాల్లో మొదటి స్థానంలో ఉండేదన్నారు. మన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడ్డక ఉమ్మదౌల్తాబాద్ మండలంలో రైతులు పండించిన ధాన్యానికి రైస్ మిల్లులు కూడా సరిపోవడం లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి దుబ్బాక ఎమ్మెల్యేగా తనని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డిసోలిపేట సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగి రి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, రైతుబంధు మండల అధ్యక్షులు మున్నా, పిఎసిఎస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్ లు వెంకట్రాంరెడ్డి, శోభ, సీనియర్ నాయకులరాజిరెడ్డి, పాల రామాగౌడ్, ఇప్ప దయాకర్, మల్లారెడ్డి, వెంకట్‌గౌడ్, జాఫార్, షాదుల్లా, సంతోష్, మంతూరి యాదగిరి, బుజ్జి, ఉప్పరి స్వామి తదితరులపాల్గొన్నారు.

### రంగారావు గౌరవార్థం పుస్తకం విడుదల

కొనసాగుతున్న దసరా ఉత్సవాల మధ్య మైసూరు రాజ వంశస్థుడు శ్రీయదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ సైకిల్ వ్యవస్థాపకుడు శ్రీఎన్ రంగారావు గౌరవార్థం ఒక పుస్తకాన్ని ప్రత్యేక పరిమిత ఎడిషన్ అగర్బతి దర్బారిని విడుదల చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో శ్రీయదువీర్ కృష్ణదత్త చామ రాజ వడియార్ మాట్లాడుతూ మైసూరు అగర్బతి పరిమళం నేడు ప్రపంచ ఖ్యాతిని పొందిందని అగర్బతికి జిఐ హూదా లభించిందిని ఇది చాలా కాలంగా మైసూరు అగర్బతి పరిమ ళాలకు నిదర్శనమన్నారు.

# ప్రగతి ప్రధాతకు పట్టం 3 మారు పట్టం కడదాం

-ప్రతిపక్షాలుడిపాజిట్లు కోసం పోరాడాల్సిందే
-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న రాష్ట్రాలో సంక్షేమ పథకాలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామంటూ మెనిఫెస్టోను ప్రకటించడం ప్రజలను మోసం చేయడ కాదా అని పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి విమర్శించారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలంలో కొనసాగిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపలో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేస్తామని భారతీయ జనతా పార్టీ ప్రకటించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. దేశంలో కుల గణన చేసేందుకు మీనా మీసాలు లెక్కిస్తున్న బిజెపి పార్టీ బిసిల సంక్షేమం కోసం కృషి చేస్తామనడం సిగ్గు చేటని విమర్శించారు.60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆర్థిక అసమానతలను తొలగించడంలో విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ అభివృద్ధి చెందడంతో పాటు శాంతి భద్రతల సమస్య రాలేదని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్‌ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఐలేష్, సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాయమాటలతో ప్రజలను మాయ చేస్తున్న కేసీఆర్

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాలుగా ప్రజలకు మాయ మాటలు చెబుతూ మోసపూరితమైన వాగ్దానాలు చేస్తూ ప్రజలను మాయ చేయడంతో సిఎం కేసిఆర్ దిట్ట అని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ విమర్శించారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం కోహీర్ మండలంలోని సజ్జాపూర్, ఖానాపూరర్, కొత్తూర్ (కె), పైడిగుమ్మల్, పైడిగుమ్మల్ తండా, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. జహీరాబాద్ ప్రాంతంలోని కర్మాగారాల్లో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పిస్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సిఎం కేసిఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే అధికారాన్ని అనుభవిస్తూ రాష్ట్రాన్ని నియంతలా పాలిస్తున్నారని విమర్శించారు. రాచరిక పాలన విముక్తి కోసం, బడుగు బలహీన వర్గాల పార్టీ అయిన కాంగ్రెకు మద్దతు పలకాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మాధవి, జడ్పీటిసి రాందాస్, ఎంపిటిసి, సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించడం: బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధిని చేసి వచ్చే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం మన్నాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ఆశీర్వాద సభలో మాణిక్‌రావు పాల్గొని ప్రసంగించారు. మూడవ మారు బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ విజయ్‌మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, శంకర్‌నాయక్, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణిక్యమ్మ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, మాజీ ఎంపిపి చిరంజీవి, నాయకులు కుత్బొద్దినన, నారాయణ, సంజీవరెడ్డి, అనుషమ్మ, మంజుల, షీలా రమేష్, మండల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈశ్వర్‌రెడ్డి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగేది లేదు : పోగుల రాజు



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బిజెపి కార్యకర్తలను ఇతర పార్టీల నాయకుల ప్రలోభాలకు గురి చేస్తున్నారని బిజెపి మండలాధ్యక్షుడు పోగలు ఆరాజు ఆరోపించారు. శనివారం నాడు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లోంగరని అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తుంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బులు, పథకాల ఆశ చూపించడం సిగ్గుచేటన్నారు. బిజెపిలో ఉన్న ఎ ఒక్క కార్యకర్త కూడ ప్రలోభాలకు లోంగి మీతో వచ్చేవారు లేరని ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు దశరథం, రాజు, మంజుల, శ్రీనివాస్ పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న ఎకే గంగాధర్ రావు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని బిఆర్ఎస్ నాయకులు ఎకే గంగాధర్‌రావు తెలిపారు. శనివారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన స్థానిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాజీనామ చేసి సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌తో కలిసి పనిచేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తానని, కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు రమేష్‌రావు, రాధా కిషన్‌రావు, పూర్ణచందర్‌రావు, అంజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ మండల స్థాయి సమావేశం

**పటాన్‌చెరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** జిన్నారం మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఎమ్మెల్యే గూడేం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎన్ఆర్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాయకోటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహణ కోరకు చర్చించారు. మొదటి విడుతగా మండల నాయకులు నాలుగు రోజుల పాటు మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గోన్నారు.





జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకుంటున్న అశోక్

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన అశోక్‌ను కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాడుతామని, పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వెలుముల సిద్దిరాములు, నాగిరెడ్డి జిల్లా నాయకులు పాల్గోన్నారు.

## పద్మనాభ స్వామి గుట్ట వద్ద పూజలు



అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద యజ్ఞం నిర్వహిస్తున్న వేద పండితులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ అచల బోధానంద సద్గురు యోగీశ్వర భూమినాథం మహరాజ్ 10వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. భూమినాథం మహరాజ్ చిత్రపటాన్ని పద్మనాభ స్వామి గుట్ట చుట్టూ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు యజ్ఞం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎంపీటీసీ రాజీనామా

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మండలంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్ శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేశారు. పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు లేదని, చందం పేట ఎంపీటీసీగా ఉన్నప్పటికి పనిచేస్తున్న నాయకులను అదిష్టానం గుర్తించకుండా, కేవలం డబ్బుల కోసమే పార్టీ పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. ఆయనతో పాటు యూత్ అధ్యక్షులు రవితేజ, రుద్రారం, చందంపేట వార్డు సభ్యులు నరేష్, స్వామి, వెంకటేష్, క్రాంతి కుమార్‌లు రాజీనామ చేశారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసిన ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్ ఎమ్మెల్యే పద్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే 50 మంది వరకు బిఆర్ఎస్‌లో చేరారు.

## గొల్లగూడెంలో చాయ్‌పే చర్చ

**సదాశివపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని గొల్లగూడెం గ్రామంలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు చాయ్‌పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో కొనసాగింది. రానున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ప్రతి బూత్ స్థాయి కార్యకర్త కష్టపడి గ్రామాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రతి ఒక్క పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంగారెడ్డి నియో జకవర్గం నుంచి శాసన సభ టికెట్‌ను అధిష్టానం ఎవరికి కేటాయించిన ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పోరాడి శాసన సభపై భిజెపి జండా ఎగిరేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీశైలం, గ్రామ బిజెపి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల శక్తి కేంద్రం ఇంచార్జిలు, జిల్లా బిజెపి నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులు పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధ్వర్యంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ మిషన్ల అనుసంధానం ప్రక్రియ, వివి ప్యాడ్ మిషన్‌లో పెపర్ అమర్చే విధానం, కంట్రోల్ యూనిట్ అపరేట్ చేసే దశలపై మాస్టర్ ట్రైనర్స్ అధికారులు, ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఏలా అపరేట్ చేయాలో క్షుణంగా వివరించారు. పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ ప్రక్రియపై తెలిపి నమూనా పోలింగ్ ఎలా చేస్తున్నారో తెలుసుకొని సందేహాలు నివృత్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సెక్టార్ అధికారులకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ ముందుగానే పక్కా ప్రణాళికతో సిద్దంగా ఉండాలన్నారు. ఎఆర్వోలు సెక్టార్ అధికారులు మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి పోలింగ్ స్టేషన్లలో గల సదుపాయాలపై అరా తీయాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. సెక్టార్ అధికారులు, స్టేషన్ హౌస్ అధికారులు, ప్రిసెండింగ్ అధికారులు మంచి సమన్వయంతో పని చేయాలన్నారు. సమస్యలు వస్తే వెంటనే పై అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అందించిన మార్గదర్శకాల ప్రకారం పోలీసు సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించేలా శిక్షణ అందించాలన్నారు. సమావేశంలో సిద్దిపేట, గజ్వేల్, అర్వోలు రమేష్‌బాబు, బన్సీ లాల్, అయోధ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చక్రియాల్‌లో 6 గ్యారంటీలపై ప్రజలకు అవగాహన

**చౌటకూరు, 28, ప్రభాతవార్త:** మండలంలోని చక్రియాల్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలపై మాజీ ఉప ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు (50 మంది) కాంగ్రెస్ పార్టీలో చేరగా దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో చౌటకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, ఉపాధ్యక్షులు రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శి బాలరాజు గౌడ్, మాజీ జడ్పీటిసి సభ్యులు సుభాష్‌రెడ్డి, సర్పంచుల రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు కృష్ణ, మండల నాయకులు అబద్, మల్లారెడ్డి, దుర్గారెడ్డి, రాంచంద్రరెడ్డి, చక్రియాల్ గ్రామ కమిటి అధ్యక్షులు రాజశేఖర్, యూత్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు రోలపాటి పండుగ, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరి, అనంతరంరెడ్డి, రాజనర్సింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆనందం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట పాఠశాలలో మాక్ పోలింగ్

**పాపన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలింగ్ విషయమై ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఓటను ఎలా వేయాలి, ఓటర్లకు అందించే సౌకర్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు వివరించి ప్రత్యక్షంగా ఓటింగ్ నిర్వహించారు. మాక్ పోలింగ్‌లో 4 గురు అభ్యర్థులు పోటీలో తలపడగా, అభ్యర్థులకు ఎన్నికల గుర్తును సైతం కేటాయించగా వంద మంది వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు నరేందర్, యశోదల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ కొనసాగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశం, వేణుగోపాల్‌రెడ్డి, శశికుమార్‌రెడ్డి, ప్రవీణ్, రాజు, నాగరాజు, జరీనా, సుకన్య, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**న్యాల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 30వ తారీఖు వరకు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకునే అవకాశం ఉందని, 21సంవత్సరాల వయసు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా, యదేశ్వచగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

## ముక్తాపూర్‌లో ఘనంగా వాల్మీకి జయంతి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్‌లో శనివారం వాల్మీకి జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అవిటి నర్సింలు, ప్రధాన కార్యదర్శి మచ్చేందర్, సభ్యులు సురేష్, విఠల్, మారుతి, గుండన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాసరస్వతి క్షేత్రం మూసివేత

**వర్గల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాసరస్వతి క్షేత్రాన్ని శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేశారు. అలాగే శ్రీ లక్ష్మీగణపతి ఆలయం, శ్రీ శనైశ్చర, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి క్షేత్రాలు మూసివేశారు. ఆదివారం తెల్లవారుజామున పుణ్యాహవాచనము, సంప్రోక్షణ, గణపతి పూజ, విశేష అభిషేకం అనంతరం యదావిధిగా ఆలయాలు భక్తుల దర్శనార్థం అందుబాటులో ఉంటాయని వేద గురువు నాగరాజుశర్మ పేర్కొన్నారు.

## గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు ఎదురులేదు

### -వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

**వర్గల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** సమాజ హితం కోరుతూ సిఎం కెసిఆర్ అట్టడుగు వర్గాల పేదల అభ్యున్నతికి వివిధ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నారని వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా బ్రతకాలన్నదే తమ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయగా అందుకు భిన్నంగా కెసిఆర్ సబ్బండ వర్గాలను ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ నుండి సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధించి సిఎం పదవి చేపట్టగానే ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా వర్తింపజేయనుండగా తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి రూ.15 లక్షల ఆరోగ్య బీమా అందనుందని, అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. అగ్రవర్ణ పేదలకు సైతం గురుకులాలు ఏర్పాటుచేసి విద్యాబోధన అందించనున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేల జీవనభృతితో పాటు రూ.400లకే గ్యాస్ అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై మహిళ ఆత్మహత్య

**బెజ్జంకి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

మనస్థాపానికి గురై మహిళ అత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపూర్‌లో చోటు చేసుకుంది. ఇంట్లో జరిగిన చిన్నపాటి గొడవతో మనస్థాపానికి గురై గుర్తు తెలియని క్రిమిసంహారక మందు సేవించడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ అసుపత్రికి తరలించగా రాత్రి సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**ఝరాసంగం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మరో మారు శాసన సభ మెట్లు ఎక్కడం తథ్యమని మండలంలోని చిలపల్లి గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షులు పురం మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేఖరులతో మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మండలంలోని ఆయా గ్రామాల్లో పూర్తయిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్ గెలుపుకు దోహదం అవుతాయన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే మాణిక్‌రావుకు మరో మారు అవకాశం కల్పించాలని, స్థానికేతరులకు అవకాశం ఇస్తే కష్టనష్టాలకు లోనుకావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఓటను ధైర్యంగా సద్వినియోగం చేసుకోవాలి

### -అల్లాదుర్గంలో ఫ్లాగ్ మార్చ్

**అల్లాదుర్గం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సిఐ జార్జి సూచించారు. శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అల్లాదుర్గం మండలం నుంచి ఆపోజి పల్లి, మందాపూర్, ముప్పారం, గడి పెద్దాపూర్ వరకు నిర్వహించారు. ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో కేంద్ర బలగాలైన రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ, హోంగార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు ఓటర్లు ఓటు హక్కును యదేశ్చగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.